01ATP31F_01ATP31F.qxd 31-01-2024 PM 11:19 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 01 ఫిబ్రవరి 2024 పేజీలు : 04

రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటాలి : జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వాలీబాల్ ఆడుతున్న కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌లు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 31. ప్రభాతవార్త ప్రతినిధి:

ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల్లో రాష్ట్ర స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు తమ సత్తాచాటి ప్రథమ బహుమతులు గెలుచుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం పుట్టపర్తి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలోని వై జంక్షన్ ఎదురుగా ఉన్న క్రీడా మైదానంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుతాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, ఆర్‌డిఓ భాగ్యరేఖ, క్రీడా అధికారి ఉదయ్‌భాస్కర్, నోడల్ అధికారి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 26 నుండి ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలను క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ లాంటి ఐదు క్రీడాంశాల్లో మహిళలు, పురుషులకు వేరువేరుగా గ్రామ సచివాలయ, మండల స్థాయిల్లో నిర్వహించడం జరిగిందని, ఈ రోజు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతూ ఉందన్నారు. ముఖ్యంగా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఆరునియోజకవర్గాల నుండి సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్‌లు బాలీబాల్‌ను ఆడారు. బుధవారం మడకశిర, బుక్కపట్నం జట్ల మధ్య కబడ్డీ, మడకశిర - పుట్టపర్తి జట్ల మధ్య వాలీబాల్, ధర్మవరం, కదిరి, పెనుకొండ నియోజకవర్గాలకు సంబంధించి ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, కోచ్‌లు, పిడిలు, పిఇటిలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ.. విస్తృతంగా గడపగడపలో ఎమ్మెల్యే

నగరాభివృద్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, జనవరి 31 ప్రభాతవార్త

వైసీపీ 56 నెలల పాలనలో నగరంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విస్తృత పర్యటన చేపడుతున్నారు. గత నాలుగు రోజులుగా ఇంటింటికీ కార్యక్రమంలో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వైసీపీ పాలనలో నగరంలో జరిగిన రూ.2,304 కోట్లతో జరిగిన సంక్షేమం, రూ.1045 కోట్లతో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ రూపొందించిన పాంప్లెట్లను ఇంటింటికీ అందిస్తున్నారు. ప్రజల్లో మమేకమై అభివృద్ధి సంక్షేమాన్ని వివరించడమే కాకుండా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీస్తూ వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతూ ఇంటింటికీ వైసీపీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా బుధవారం నగరంలోని 10వ డివిజన్‌లో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష హోదాలో రావాలి జగన్ కావాలి జగన్‌కార్యక్రమంలో నగరంలో పర్యటించామన్నారు. అప్పటి టిడిపి హయాంలోపైప్‌లైన్ల కోసం ఇష్టానుసారంగా రోడ్లను తవ్వి వేయడంతో ప్రజలు నడిచేందుకు కూడా ఇబ్బందులు పడుతూ తమ ఇళ్ల వద్ద తవ్విన గుంతలు పూడిస్తే చాలని తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి రాగానే సమస్యను పరిష్కరిస్తామని, ఇచ్చిన మాట మేరకు నగరంలోని అన్ని డివిజన్లలో రోడ్ల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ప్రధానంగా పేదలు నివశించే ప్రాంతాల్లో చిన్నచిన్న సందుల్లో కూడా రోడ్ల అభివృద్ధి చేపట్టామని, నేడు ఆయా ప్రాంతాలలో పర్యటిస్తుంటే తాము చేసిన అభివృద్ధిని ప్రజలే చెబుతూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని సంక్షేమాన్ని కూడా పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ప్రజలు కూడా వైసీపీ పాలనలో తమకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తమప్రాంతంలో అభివృద్ధి జరిగిందని, మరోమారు వైసీపీకి ఓటు వేస్తామని స్పష్టంగా చెబుతున్నారన్నారు. ప్రతి పక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా మరోమారు వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అధికారంఓలకి వస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు నేతలు పాల్గొన్నారు.

అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

- జర్నలిస్ట్ హౌస్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులు

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్‌కు సంబంధించి జర్నలిస్టు హౌసింగ్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్‌ఓ గాయత్రిదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిఓఎంఎస్ నెంబర్ 535లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ సైట్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్నజర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్, విజయవాడ వారి కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 335 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత జాబితాను ఆయా మండలాల తహశీల్దారులకు పంపించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అర్హత ఉ న్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందు కోసం అవసరమైన స్థలాన్ని సేకరించాలని ఆర్డిఓలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి మీడియా జర్నలిస్టు హౌసింగ్ కమిటీ సభ్యులు జి.రామచంద్రారెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే అవకాశం 20 ఏళ్ల తర్వాత వచ్చిందని, అర్హులందరికీ స్థలాలు ఇవ్వాలని కోరారు. అనర్హత కలిగిన సభ్యులకు అభ్యంతరాలు తెలియజేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. వరుసగా ఐదేళ్లు అక్రిడిటేషన్‌ఉండి ఏదైనా కారణం చేత ఈ ఏడాది అక్రిడేషన్ రాకపోతే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు. కమిటీ సభ్యులు ఆర్.భోగేశ్వరరెడ్డి, పి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ రాకముందే ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రిడిటేషన్ ఉన్న వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో ఐ అండ్ పిఆర్ డిఐపిఆర్‌ఓ గురుస్వామి శెట్టి, ఆర్డిఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, గుంతకల్ ఆర్డిఓ కార్యాలయం డిఏఓ భూషణం, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ బాలాజీ, పిఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యక్రమాల్లో దూకుడు పెంచిన మాజీ మంత్రి పరిటాల సునీత

- 2వ తేది (రేపటి) నుంచి వరుసగా కార్యక్రమాలు - ఓవైపు జయహో బిసి సభలు, మరోవైపు భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలు

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రి పరిటాల సునీత పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ఏర్పాటు చేశారు. ఇక నుంచి దూకుడుగా వెళ్లాలని, వరుసగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక చేశారు. ఇందులో భాగంగా అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ముందుగా రూరల్ మండల రాచానపల్లి పంచాయితీ నేతలతో సమావేశమై, వరుసగా ఐదు రోజుల పాటు నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. 1వ తేదిన రాచానపల్లి, బిఎన్‌ఆర్ కాలనీ, ఎస్సీ కాలనీ, దోబి కాలనీ, పరిటాల రవీంద్ర కాలనీలలో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే 2వ తేది ఆర్‌ఎస్‌ఆర్ కాలనీ, రామకృష్ణపురం, సిండికేట్ నగర్‌లోని కొన్ని కాలనీలు, 5, 6 తేదీల్లో సిండికేట్ నగర్‌లో వరుసగా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఓ వైపు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహిస్తూనే.. జయహో బిసి సభలు కూడా నిర్వహించాలని నిర్ణయించారు. 3వ తేది ఒకే రోజు రెండు మండలాల్లో బిసి సభలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ఎన్నికలకు ఇక ఎంతో సమయం లేదని, మనం దూకుడుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మనకు ప్రతిరోజు ప్రతి గంట చాలా ముఖ్యమైందన్నారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో చంద్రబాబుని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, అలాగే రాష్ట్రాదులో టిడిపి జెండా ఎగరాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

అభివృద్ధి అంటే బాబు- బాబు అంటే భవిష్యత్తు..

- నాడు కియా పరిశ్రమ నేడు గార్మెంట్ పరిశ్రమ రేపు గ్రీన్ పవర్ - టిడిపి సీనియర్ నేత పిజెఆర్

మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

అభివృద్ధికి మారుపేరు నారా చంద్రబాబునాయుడని అభివృద్ధి అంటే బాబు.. బాబు అంటే భవిష్యత్తు అని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కావాలంటే ఒక నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. నాడు జిల్లాలో కియా పరిశ్రమబాబు తెచ్చారన్నారు. నేడు చంద్రబాబు సహకారంతో పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో మహిళలకు వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. 5వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గార్మెంట్ త్వరలో బాబుకి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. గ్రీన్ పవర్-రైతులకు ఉపయోగపడే పనిముట్లు సేకరణతయారీ కేంద్రాలు, రైతులు పండించిన పంటలు నిల్వ చేసుకోవడానికి కోల్డ్‌స్టోరేజ్ యూనిట్స్, పండించిన పంటలను ప్రాసెస్ చేసి ఎక్స్‌పోర్ట్ చేసే యూనిట్స్, విండ్ మిల్స్ అండ్ సోలార్ పవర్ జనరేషన్ యూనిట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. మాట చెప్పి మడమ తిప్పడం జగన్ నైజం, చెప్పామంటే చేసి చూపించేది బాబు నైజాం అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని ఎద్దేవా చేశారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా, భూదందాలు, మహిళలపై అత్యాచారం ఈ ఐదు సంవత్సరాలలో ఎక్కువయ్యాయన్నారు. యువతకుఉద్యోగాలు లేక కూలీ పనులు చేసుకుంటున్నారన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో సీఎం జగన్ రెడ్డి ఒక్క పరిశ్రమ తెచ్చిన పాపాన పోలేదన్నారు. ఆర్బాటమే తప్ప అభివృద్ధి లేదన్నారు. రైతులకు గిడ్డంగులు ఏర్పాటు చేస్తామని గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇంత వరకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకి ఆధ్యుడు తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షులుడ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. అందుకనే నారా చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుని అభివృద్ధిని, సంక్షేమాన్ని సాధించుకుందామన్నారు. బాబు హయాంలో అనంతపురం జిల్లాలో కియో మోటార్స్ చిత్తూరు సిటీ, హీరో మోటార్స్, ఇసుజు మోటార్స్, సెల్కాన్, కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్, అల్ట్రా మెగా సోలార్ ప్లాంట్, శ్రీరామ్, సాగర్‌ప్రాజెక్టు, హంద్రీనీవా సుజల స్రవంతి, అమరావతి రాజధాని ఏఐఎంఎస్, ఎన్ఐడి, హై కోర్టు, విఐటి, ఎస్ఆర్ఎం, గోదావరి పోలవరం ప్రాజెక్టు, పట్టిసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్, పోకొండ రిజర్వాయర్, ఎల్ సిరమిక్‌ప్లాంట్, హెలి టూరిజం, శ్రీకాకుళం కలింగపట్నం పోర్టు, ఎన్పిసిఐఎల్, ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియం, తోటపల్లి ప్రాజెక్టు ఇలా ప్రతి జిల్లాకి ఏదో ఒక సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు గారిదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు రావాలన్నా యువతకు ఉద్యోగాలు రావాలన్నా మహిళలు సంక్షేమంగా ఉండాలన్నా రైతన్నలు ఆనందంగా ఉండాలన్న ఒక నారా చంద్రబాబునాయుడు రావాలన్నారు. అందుకనే బాబుని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు.

ఆడవారితో ఎలా మాట్లాడాలో తెలుసుకోండి ఎమ్మెల్యే గారు

- నీవు వేలు చూపిస్తే భయపడేవారు ఎవరూ లేరు అన్నా
- నీ సొంత డబ్బుతో చేయించినట్లు డబ్బా కొట్టుకుంటే ఎవరూ నమ్మరు
- మున్సిపల్ ఛైర్మన్ పొరాళ్ల శిల్ప ఎమ్మెల్యే పై ఆగ్రహం
- దుర్గం అభివృద్ధికి సీఎం జగన్ నిధులు ఇవ్వలేదు - ఏపి ప్రభుత్వం ఇచ్చింది: ఎమ్మెల్యే కాపు
- ఎమ్మెల్యే.... ఛైర్‌పర్సన్ మధ్య మాటల యుద్ధం

కౌన్సిల్ సమావేశం దృశ్యం

రాయదుర్గం, జనవరి 31 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి గారు ఆడోళ్ళతో ఎలా మాట్లాడాలో తెలుసుకొని మాట్లాడాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఫైర్ అయ్యా రు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్స పన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరైయారు. ఈ సమావేశ ంలో మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ పొరాళ్ల శిల్ప మాట్లాడుతూ ఆడోళ్ళతో ఎలా మాట్లాడా లో తెలుసుకొని మాట్లాడాలని అంటూ ఆయనకు చివాట్లు పెట్టారు. మీరు వేలు చూపించి మాట్లాడితే భయపడేవారు ఎవరూ లేరు. నీవు ఒక ఎమ్మెల్యే కాబట్టి ప్రభుత్వపరంగా రిప్రజెంటివ్‌గా ఉంటూ నిధులు తెచ్చావాని అయితే అందంతా నీ సొంత డబ్బులతో చేయించినట్లు డబ్బా కొట్టుకుంటే ప్రజలు ఎవరూ నమ్మరని కౌంటర్ ఇచ్చారు. మహిళా మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ అయిన నన్ను వేలు చూపించి, బెదిరించి మాట్లాడాలని అనుకుంటే నీ బెదిరింపులకు ఎవరూ భయపడరని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నీవ్వేం టో, నీలో ఉన్న నిజ స్వరూపం ఎంటో అందరికి తెలుసన్నారు. మహిళా ఛైర్‌పర్సన్ కౌంటర్‌తో కాపు నీళ్లు నమ్మలడాన్ని అందరూ గమనిం చారు. అనంతపురం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాయదు ర్గం అభివృద్ధికి తన సొంత నిధులు ఖర్చు పెట్టానని నియోజకవర్గంలో దాదాపు అన్ని దేవాల యాలకు విరాళాలు ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే నేనన్నారు. మున్సి పల్ కౌన్సిల ర్లు అందరూ తనవారేనని అందరితో మాట్లాడు తున్నానని, రాయదుర్గం ఏ వర్గం సప్రైట్‌గా లేదని, అంతా కాపు వర్గమేనని పేర్కొ న్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాయదుర్గంలో ఫవర్‌ఫుల్ వ్యక్తిని నేనని, ప్రతి కౌన్సిలరు నావద్దకే రావాల్సిందేనని అన్నారు. మున్సిపాలిటిలో ఎన్నో సమస్యలను సొంత ఖర్చులతో పరిష్కారం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో ఇద్దరు కాంట్రాక్టర్లు చేసిన పనులకు డబ్బులు రాకున్నా నా మీద ఉన్న గౌవరవంతో పనులు చేయించారన్నారు. తాగునీటి సమస్యకు కౌన్సిల్ సభ్యులు కానీ, ఛైర్మెన్ కానీ పట్టించుకోకున్నా తామే ముందుండి పరిష్క రించామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 32వార్డుల కౌన్సిల్ సభ్యులకు ప్రచార ంచేసి ముందుండి గెలిపించామన్నారు. ఇక నుండి అందరూ కలిసికట్టుగా పనిచేసి రాయదుర్గం అభివృద్ధికి తోర్పడాలన్నారు. సమావేశం జరుగు తున్న ంత సేపు కౌన్సిలర్లు, అంధికారులు అంతా మౌనం వహించారు. సమా వేశంలో మాట్లాడిన తర్వాత ఎమ్మెల్యే వెళ్లిపోవడంతో కౌన్సిల్ సమావేశం యధావిధిగా కొనసా గింది. ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఛైర్‌పర్సన్‌కు జరి గిన అవమానాన్ని కౌన్సిల్ సభ్య లు ఎవరూ స్పందిచలేద న్నారు. ఒక మహిళకు జరిగిన అన్యాయాన్ని కౌన్సిల్ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకో కపోవడం దురదృష్టకరమన్నారు. దీంతో మహిళా కౌన్సిలర్లు ముకు మ్మడిగా లేసి ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్‌లో ఉండే ఛైర్‌పర్సన్‌కు మహిళా కౌన్సిలర్లకు లేదే కానిస్టే బుళ్లు సెక్యూరిటిగా ఇవ్వాలని వారు కౌన్సిల్‌లో లేవనెత్తారు. దీంతో సీఐ కలుగచేసుకుంటూ పర్సనల్‌గా సెక్యూ రిటి కావాలంటే ఎస్పీ ఆదేశాలు కావాలని, సమావేశాలు జరిగినప్పుడు భద్రత కావాలంటే పంపిస్తామన్నారు. అనంతరం పట్టణంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, పరిష్కారం దిశగా ప్రయత్నించాలని పలువురు కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. దీంతో పాటు వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానం గా తయా రైందని కౌన్సిలర్లు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. పట్టణంలో బళ్లారి రోడ్డు, లక్ష్మిబజార్ ప్రాంతాల్లో విచ్చల విడిగా వదులుతు న్న పశువుల నుండి ప్రమాదాలు జరుగుతున్నాయని, జయమానులను పిలిపించి పశువుల కట్టడి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సీఐ, డిఈ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వారు సమాదానం ఇస్తూ పశువుల కట్టడికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకు ముందు 7వ వార్డు కౌన్సిలర్ రాయదుర్గం అభివృద్ధి కుంటు పడిందని నిధులు లేక సతమతమౌ తున్నా యని ప్రశ్నించగా అందుకు ఛైర్మెన్ బదులు ఇస్తూ అధికార పార్టీలోనే రెండు వర్గాలు ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమౌ తుందని పేర్కొన్నారు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే, ఛైర్‌పర్సన్ మధ్య వాగ్వివాదం జరిగింది. ఒక్కొ రికొక్కరు వేలు చూపించ డానికి దారితీసింది. దీంతో రాయదుర్గం మున్సిపల్ పరిపాలన వ్యవస్థ అస్థవ్యస్థంగా మారీ ప్రశ్నార్థకంగా మారిందని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు పోయి ప్రజా సమస్యలను ప్రక్కదారి పట్టిస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ స్థలం..ప్రయివేటు జులుం..

- సొమ్మొకరిది...సోకొకరిదిలా ప్రభుత్వ స్థలాల్లో పాగా..! - వేలల్లో అద్దెలు వసూలు..చోద్యం చూస్తున్న అధికారులు

నివేశన స్థలం పక్కన వెలసిన దుకాణాలు

జాతీయ రహదారి పక్కన ఉన్న తోపుడు బండ్లు

యాడికి(తాడిపత్రి),జనవరి31, ప్రభాతవార్త

వాణిజ్య ప్రాంతంగా అభివృద్ధి చెందిన యాడికి మండలం రాయలచెరువులోని ప్రభుత్వ స్థలాల్లో గద్దల్లా వాలి కొందరు దర్జాగా సొమ్ము చేసుకుంటున్నా సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బస్టాండు ప్రాంతం, నగరూరు రోడ్డు, గుత్తి రోడ్డు తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ, పంచాయతీ స్థలాల్లో జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న దుకాణాదారుల నుంచి ఎలాంటి హక్కులు లేని కొందరు ముక్కుపిండి వసూలు చేసుకుంటున్నారు. వివిధ రకాల వ్యాపారాలకు రాయలచెరువు వెన్నుదన్నుగా నిలుస్తుండటంతో ఖాలీ స్థలాలకు మంచి డిమాండు ఉంటోంది. దీన్ని అవకాశంగా మలచుకున్న కొందరు అక్రమార్కులు తమకున్న రాజకీయ అండదండలను అడ్డుపెట్టుకొని నెలసరి అద్దెలు వసూలు చేస్తుండటం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

1 ఃనాగవేణమ్మ, కృష్ణమాచార్య పేరుమీద ప్రభుత్వం నుంచి ఉచితంగా పొందిన ఈ నివేశన స్థలంలో లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకున్నారు. ఈ ఇంటిని అద్దెకు తీసుకున్న కొందరు ఈ ఇంటి చుట్టూ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని దుకాణాలకు ఇచ్చి నెలకు రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు వసూలు చేసుకుంటున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా జాతీయ రహదారి అధికారులు గాని, పంచాయతీ అధికారులు గాని, ఆర్‌అండ్‌బీ అధికారులు గాని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ దుకాణాల పక్కనే ఉన్న స్థలంలో కొందరు పేదలు ఉచితంగా దుకాణాలు నిర్వహించుకోవడం, ఇక్కడ మాత్రం వేలకు వేలు దండుకోవడం చూస్తుంటే రాజకీయ పార్టీల నాయకులు, అధికారుల పాత్ర పైన కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

2. రాయలచెరువులోని పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ప్రభుత్వ కార్యాలయాలు కనపడకుండా కప్పేసిన ఈ తోపుడు బండ్లు, దుకాణాల వ్యవహారం రచ్చకు దారితీస్తోంది. ఇవి పూర్తిగా ప్రభుత్వ స్థలాలని అందరికీ తెలిసినా సంబంధం లేని, రాజకీయ పలుకుబడి కలిగిన కొందరు బండికింత అంటూ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో బండికి రూ. 1,000లు నుంచి రూ.2,500 లు వంతున ఇవ్వాల్సిందేనంటూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. అదేమని అడిగే అధికారులే లేకుండా పోయారు.

పంచాయతీకి ఆదాయ వనరులుగా ఉండాల్సిన ఈ ప్రభుత్వ స్థలాల్లో ప్రయివేటు జులుం పెరిగిపోతోందని, ప్రజా ప్రయోజనం కోసం ఉపయోగపడాల్స

02ATP27_02ATP27.qxd 31-01-2024 PM 10:36 Page 1

జగన్ పాలనలోనే ప్రజలకు సంక్షేమం

హిందూపురం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త

ప్రజలకు సంక్షేమ ప్రతులను అందచేస్తున్న దీపిక, శాంతమ్మ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే ప్రజలకు వందశాతం సంక్షేమం అందుతోందని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా బుధవారం హిందూపురం మున్సిపాలిటీ 12వవార్డు మోడల్‌కానీలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ప్రతులను ప్రజలకు అందచేసి పథకాలను వివరించారు. అదేవిధంగా స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని వాలంటీర్ వ్యవస్థ ద్వారా గడప వద్దకే సంక్షేమ పథకాలు చేరవేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రి కావాలని వారు పేర్కొన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా వున్నారని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థి ప్రతిభ

హిందూపురం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త

అవార్డు అందుకుంటున్న సిరి చందన

జిల్లా స్థాయిలో అమరవీరుల వీరగాథ అనే అంశంపై జరిగిన చిత్రలేఖనం పోటీల్లో పట్టణంలోని బాలయేసు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సిరిచందన ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి చేతుల మీదుగా మెమెంటో ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

ఫిబ్రవరి 4న కావూరు కుటుంబం నృత్యప్రదర్శన

- వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యం
- టిడిపి పాలనలోనే లేపాక్షి అభివృద్ధి
- విలేకరుల సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప

లేపాక్షి, జనవరి 31 ప్రభాతవార్త

మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ జయప్ప

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సాంప్రదాయ నృత్యం, భరతనాట్యం కావూరు కుటుంబసభ్యులు ఫిబ్రవరి 4వతేదీన వీరభద్రస్వామి ఆలయం ప్రాంగణంలో ప్రదర్శించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్‌జిహెచ్ ఫంక్షన్‌హాల్‌లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండలకన్వీనర్ మాట్లాడుతూ ఏడాదికి ఒకరోజు కావూరి కుటుంబ సభ్యులు ఏదో ఒకదేవాలయంలో సాంస్కృతికప్రదర్శనలు నిర్వహిస్తారన్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ డ్యాన్స్ కంపెనీతో సంప్రదించి సాంస్కృతిక కార్య క్రమాన్ని లేపాక్షి ఆలయం ప్రాంగణంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నట్లు జయప్ప తెలిపారు. 4వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించేందుకు అధికసంఖ్యలో ప్రజలురావాలన్నారు. బాలకృష్ణఎమ్మెల్యేగా లేపాక్షి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. నంది ఉత్సవాల పేరుతో నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో లేపాక్షి ఉత్సవాలను జరిపించి ప్రపంచ దేశాలకు లేపాక్షి ఆలయగొప్పతనాన్ని తెలియచేసినఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. నందమూరి బాలకృష్ణ కృషితో లేపాక్షి పంచాయతీ ఆదాయం కూడా పదింతలు పెరిగిందన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో 25 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. నందమూరి బాలకృష్ణ ఎక్కడ వున్నా లేపాక్షి అభివృద్ధిపైనే తన దృష్టి కేంద్రీకరిస్తున్నారన్నారు. ఆలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగలింగారెడ్డి, సిటీ ఆంజనేయులు, సదాశివరెడ్డి, రమేష్, షెక్షావలి, చంద్రశేఖర్‌గౌడ్, బాయినపల్లి రవి, బుల్లెట్ రవి, అంజి, అన్నప్ప, మరేష్, డిష్ మంజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళపై దాడి

- కమ్మలు, చైన్ దొంగతనానికి విఫలయత్నం

లేపాక్షి, జనవరి 31 ప్రభాతవార్త

మండలంలోని వడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగరాజమ్మ లక్కేపల్లికుంట ప్రాంతంఓ పశువులు మేపుతుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఆమెపై దాడి చేశారు. ఆమె చెవి కమ్మలు, తాళిబొట్టు, రెండు బంగారు బిల్లలు బలవంతంగా లాక్కోని భయంతో అక్కడే పడేసి పరారయ్యారు. వివరాలు ఇలా వున్నాయి. వడ్డేపల్లి గ్రామానికి చెందిన పెద్దన్న గారి గంగరాజమ్మ పశువులను మేతకు లక్కేపల్లికుంట ప్రాంతానికి తీసుకెళ్లింది. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు స్కూటర్‌పై వచ్చి చెరువులో చేపలు వున్నాయా అని ఆమెను అడిగారు. చేపలు లేవని గంగరాజమ్మ తెలిపిన వెంటనే ఓ వ్యక్తి ఆమె ముఖంపై పిడి గుద్దులు గుద్ది బలవంతంగా చెవి కమ్మలు లాక్కునేందుకు ప్రయత్నించారు. గంగరాజమ్మ గట్టిగా అరవడంతో కత్తి చూపి అరిస్తే చంపుతామని బెదిరించి చెవి కమ్మలను బలవంతంగా లాగేశారు. ఆ సమయంలో చెవులు రెండు కింద భాగంలో తెగిపోయాయి. తాళిబొట్టు బంగారు బిల్లలు లాక్కొని భయంతో అక్కడే పడేసి స్కూటర్‌పై పరారయ్యారు. ముఖంపై గుద్దిన దెబ్బతో పాటు చెవుల నుండి వస్తున్న రక్తాన్ని చూసి గంగరాజమ్మ గట్టిగా అరవడంతో ఆ చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే గుర్తుతెలియని వ్యక్తులు పరారయ్యారు. గంగరాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నూతన ఎస్సైగా అంజనేయులు బాధ్యతల స్వీకరణ

కంబదూరు,జనవరి 31,ప్రభాతవార్త:

బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

మండలానికి నూతన ఎస్ఐగా అంజనేయులు బుధవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. గతంలో అక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న యువరాజు సిఐగా పదోన్నతిపై కర్నూలు జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఎస్‌గా బాధ్యతలను స్వీకరించిన అంజనేయులు బోమ్మనహాల్ నుండి బదిలీపై ఇక్కడికి విచ్చేశారు.

కంబదూరు తహశీల్దార్ బదిలీ

కంబదూరు,జనవరి 31,ప్రభాతవార్త:

కంబదూరు తహశీల్దార్‌గా విధుల నిర్వహిస్తున్న నయాజ్ అహమ్మద్‌ను ఎన్నికల బదాలీలలో భాగంగా చిత్తురు జిల్లాకు ఆయనను బదిలీ చేస్తున్నట్లు ఏపి ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారి చేసింది. అయితే ఎన్నికలకు సంబంధించిన అధికారులను ముందుగా ప్రభుత్వం మదిలీ చేస్తున్న విషయం తెలిసిందే.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీచేసిన డియస్‌పి శ్రీనివాసులు

బ్రహ్మసముద్రం జనవరి 31 ప్రభాతవార్త,

విధ్యార్థులతో మాట్లాడుతున్న డియస్‌పి శ్రీనివాసులు

మండల పోలీస్ స్టేషన్‌ను బుధవారం డియస్‌పి శ్రీనివాసులు అకస్మిక తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను తనికీచేసిన అనంతరం మాట్లాడుతూ మండలంలో మట్కా, పేకాట, ఇసుక వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధచూపి అరికట్టాలని అన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబెద్కర్ గురుకులంలో విధ్యార్థులకు దిశాయాప్ వల్ల మహిళలకు జరిగే మంచిని వివరించారు. ప్రతి విధ్యార్థిని బ్యాడ్ టచ్, మంచి టచ్‌పై అవగాహన కలిగివుండాలని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించకుండా అడ్డుపడాలని విధ్యార్థినులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఐ పరశురాముడు, వైస్ ప్రిన్సిపాల్ కృపమ్మ, టీచర్‌లు పాల్గొన్నారు

పిబ్రవరి 2న సాధారణ సర్వసభ్య సమావేశం

బ్రహ్మసముద్రం జనవరి 31 ప్రభాతవార్త,

పిబ్రవరి 2తేదీన సాదారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపిడీఓ దాసానాయక్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతి మూడునెలలకోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రాదేశిక సభ్యులు, గౌరవ సభ్యులు, అన్ని శాఖల అధికారులు సమావేశంకు హాజరై మండల అభివృద్ధికి చేయవల్సిన పనులను చర్చించి మండల అభివృద్ధికి సహకరించాలని తెలిపారు.

తల్లి శెట్టిగారి గంగమ్మ వర్ధంతికి అన్నదానం చేసిన సర్పంచ్ శెట్టిగారి మంజునాథ

బ్రహ్మసముద్రం జనవరి 31 ప్రభాతవార్త,

అన్నదానం చేస్తున్న సర్పంచ్

మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన శెట్టిగారి మంజునాథ, రాజ్‌కుమార్‌ల తల్లిశెట్టిగారి గంగమ్మ, వర్ధంతి సందర్భంగా రాయదుర్గంలోని రామక్రిష్ణ వృధ్ధాశ్రమంలో తల్లిగారి జ్ఞాపకార్తం భైరవానితిప్ప సర్పంచ్ శెట్టిగారి మంజునాథ వృధ్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఆడుదాం ఆంధ్రా ఆటలో ద్వితియ స్థానంలో నిలిచిన గురుకులం విధ్యార్థినులు

బ్రహ్మసముద్రం జనవరి 31 ప్రభాతవార్త,

విధ్యార్థులతో టీచర్‌ల దృశ్యం

మండలంలోని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ గురుకు ల విధ్యార్థినులు అడుదాం అంధ్రా అటలు కార్యక్ర మంలో వాలీబాల్, కబడీ పోటీలలో ద్వితియ స్థానంలో నిలిచిన బ్రహ్మసముద్రం గురుకుల పాఠశాల విధ్యార్థినులకు పదివేలు ప్రైజ్‌మని, మెమెంటో అందుకొన్న విధ్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ సత్యావతమ్మ, వైస్ ప్రిన్సిపాల్ కృపమ్మ విధ్యార్థినులను ప్రశంశించారు.

దేవమ్మ, దుర్గమ్మదేవి ఊరు దేవర కార్యక్రమంలో పాల్గొన్న ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు, శంకర్‌నారాయణ....

కణేకల్లు, జనవరి 31 ప్రభాతవార్త:

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న వైకాపా నాయకులు..

మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీ దేవమ్మ, దుర్గమ్మ దేవి ఊరుదేవర జాతరలో ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్‌నారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహరెడ్డి, యువనేత వై.బీమరెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆ గ్రామంలోకి నాయకులువెళ్లగానే బాణాసంచ కాల్చి వైయస్ఆర్‌సిపి నాయకుడు హాళ్లి భీమన్న కుమారుడు హాళ్లి నాగరాజు, నాయకులు, గ్రామస్థులు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయానికి వెళ్లి శ్రీ దేవమ్మ మరియు దుర్గమ్మ అమ్మవారన్లకు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మాజీ ఎంపిపి ఆలేరి రాజుగోపాల్, రూరల్ బ్యాంక్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప, రైతు సలహా సంఘం అధ్యక్షులు ఆలేరు లక్ష్మికాంతరెడ్డి, మారెంపల్లి నాగరాజు, తిమ్మప్ప, వైయస్ఆర్‌సీపీ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవత జాతరలో పాల్గొన్న బండి....

కణేకల్లు, జనవరి 31 ప్రభాతవార్త:

వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం...

గ్రామ దేవత జాతరలో రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, ఆసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. బుధవారం కణేకల్లు మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో జరిగిన గ్రామ దేవత నాంకాలమ్మ ఊరుదేవర జాతరలో ఆ సేవాసమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన మిత్రులు హాళ్లి భీమన్న, హాళ్లి సురేష్, హాళ్లి నాగరాజు, మారెన్న, నాగరాజుల ఆహ్వానం మేరకు అమ్మవారి పూజలోన్ల పాల్గొని కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు సిద్దలింగప్ప, పైతోట ముత్తయ్య, అజయ్, టైలర్ రఘు, మిత్రులు విశాంత్రి ఉద్యోగి గొల్ల గోపాల్, భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గొర్రెల కాపరులు మృతి...

డి.హీరేహాళ్, జనవరి 31 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొర్రెల కాపరి రుద్రేష్....

మండల పరిధిలోని జాతీయ రహదారి జాజరకల్లు టోల్గేట్ వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది. సంఘటన సమాచారం అందుకున్న ఎస్సై రంగడు యాదవ్ వెంటనే సంఘనా స్థలానికి చేరుకున్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు బుధవారం వేకువ జామున ఐచర్ వాహనం ఢీకొని గొర్రెల మందుపై దూసికెళ్లిన ఘటనలో మందలోని 18 గొర్రెలు, ఇద్దరు కాపరులు మరణించినట్లు ఎస్సై తెలిపారు.

మృతి చెందిన గొర్రెలను రోడ్డు నుండి పక్కకు తొలగిస్తున్న దృశ్యం

సరిహద్దులోని కర్ణాటక ప్రాంతం నక్కలపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములైన గొర్రెల కాపరులు రుద్రేష్(30), గోపాల్(25) మేత కోసం గొర్రెలను తీసుకెళ్తున్నారన్నారు. మండల పరిధిలోని నాగలాపురం గ్రామానికి గొర్రెలను మేత కోసం తీసుకెళ్తున్నారని ఈ నేపథ్యంలో లారీ రూపంలో ఈ సంఘటన చోటు చేసుకుందని ఆయన చెప్పారు. కర్ణాటక బళ్లారి పట్టణం నుండి సిమెంటులోడుతో కేరళ రాష్ట్రంలోని త్రిశూలకు వెళ్తున్న ఐచర్ లారీ అదివేగంగా రావడంతో అదుపుతప్పి గొర్రెల మందపై దూసుకెళ్లి అనంతరం వాటిని పక్కకు తీసుకెళుతున్న ఇద్దరు కాపరులను ఢీకొనడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఘటనలో కాపరి రుద్రేష్(30)అక్కడిక్కడే మృతి చెందడంతో గాయాలు పాలైన గోపాల్(25)ను చికిత్స కోసం బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఎస్సై చెప్పారు. మృతు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బళ్లారి, రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో శవ పంచనామాలు చేయించి మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

తల్లి, బిడ్డలను సంరక్షించుకోవడం మన బాధ్యత

- డిఎంహెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), జనవరి 31, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్ హెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి

ప్రసవిస్తూ ఏ తల్లీ బిడ్డ కూడా మృతి చెందరాదని, గర్భందాల్చినప్పటి నుండి ప్రసవించే వరకు వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శ్రీసత్యసాయి జిల్లా డిఎం హెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవరాం జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయం నందు నవంబర్, డిసెంబర్ 2023నెలలకు సంబంధించి మాతృ, శిశు మరణాలకు సంబంధించి జిల్లా సబ్ కమిటీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక మాతృమరణం, 12 శిశు మరణాలు, సంభవించాయని, వీటిలో నవంబర్ 6న గాండ్ల పెంట పిహెచ్‌సిలో 2, కనగానపల్లి పిహెఛ్‌సిలో-3, అమడగూరు పిహెచ్‌సిలో -1, డిసెంబర్‌లో 2023లో ముదిగుబ్బ పిహెచ్‌సిలో -1, ఎనుములపల్లి యుపిహెచ్‌సిలో-1, పుట్టపర్తి పిహెచ్‌సి-1, దర్శినమల పిహెచ్‌సి-1, పెద్దమంతూరు పిహెచ్‌సి-1, ఎన్ఎస్ గేట్ పిహెచ్‌లో 1 మాతృమరణం సంభవించినట్లు తెలియజేశారు. ఆయా పిహెచ్‌సిలకు సంబంధించి ఆరోగ్య సిబ్బందితో డిఎంహెచ్‌ఓ క్షుణ్ణంగా పరిశీలించి సమీక్ష నిర్వహించి సలహాలు, సూచనలు చేశారు. ఏ తల్లీబిడ్డ జన్మనిస్తూ మరణించరాదని డిఎంహెచ్‌ఓ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.డి.కృష్ణయ్య, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.సెల్వియసోలోమన్, పిడియాట్రీషియన్ డా.వెంకటేష్, గైనకాలజిస్ట్ డా.పావని, డిపిహెచ్‌ఎన్‌ఓ వీరమ్మ, సిడిపిఓ గాయత్రి, హెచ్ఇ చంద్రనాయక్, 108 అబ్దుల్ హుసేన్, సంబంధిత వైద్యాధికారులు, సూపర్‌వైజర్ సిబ్బంది, ఆరోగ్యకార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊరుదేవరలో పాల్గొన్న ఎంపిపి

విడపనకల్లు, జనవరి 31 ప్రభాతవార్త

దేవరలో పాల్గొన్న ఎంపిపి

మండలంలోని పాల్తూరు గ్రామ పంచాయతీ గాజుల మల్లావరంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఊరుదేవరను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కరణం పుష్పవతి హాజరై గ్రామంలో వెలసిన పెద్దమ్మ, సుంకులమ్మ, మారెమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటు వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, గాజుల చిన్నవెంకటేష్, పెద్దవెంకటేష్, డిష్ వెంకటేష్, వన్నారెడ్డి, కావలి వెంకటేష్, శంకర్‌గౌడ్, నాగరాజు, సత్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

విడపనకల్లు, జనవరి 31 ప్రభాతవార్త

దగ్ధమైన గడ్డివామిని పరిశీలిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి పక్కీరప్ప

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన మండల పరిధిలోని పాల్తూరు గ్రామ పంచాయతీలోని గాజులమల్లాపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ రెవెన్యూ అధికారి పక్కీరప్ప తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వన్నారెడ్డికి వ్యవసాయంతో పాటు పశువులు వున్నాయి. పశువుల మేత కోసం గ్రామ శివారులో తన స్థలంలో ఏర్పాటు చేసిన గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధమైంది. గ్రామస్తులు గమనించి నీళ్లతో మంటలు ఆర్పారు. అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం అందచేయడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఎవరైనా సిగరెట్ తాగి పడవేయడంతో మంటలు వ్యాపించి వుంటాయని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంలో గడ్డి కాలిపోవడంతో దాదాపు 2 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

3న పెద్దిరెడ్డి రాక

- మున్సిపల్ వార్డుల సమీక్షలు

హిందూపురం, జనవరి 31 ప్రభాతవార్త

సమీక్ష చేస్తున్న నాయకులు

వైసిపి రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ నెల 3వతేదీన హిందూపురం వస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఇప్పటికే హిందూపురం రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో పంచాయతీల సమీక్షలను మంత్రి పూర్తి చేశారు.

హాజరైన కౌన్సిలర్లు

అదేవిధంగా మున్సిపాలిటీలో కూడా సమీక్షలు చేయనున్నారు. మడకశిర నియోజకవర్గంలో ఫిబ్రవరి 2వతేదీన మండలాల వారి సమీక్షలు చేసిన తరువాత అదే రోజు రాత్రి మంత్రి హిందూపురం చేరుకుని బస చేస్తారు. మరుసటిరోజు పట్టణంలో నాలుగు వార్డులకు ఒకచోట సమీక్ష సభలు నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ పథకాల లబ్దిదారులు పాల్గొని కార్య క్రమాలు విజయవంతం చేయాలని చర్చించారు. మంత్రి వీలును చూసుకుని మరో రోజు ఇక్కడికి వచ్చి మిగిలిన వార్డుల సమీక్షలు చేస్తారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లాపల్లి బాబురెడ్డి, గుడ్డంపల్లి వేణురెడ్డి, మున్సిపల్‌వైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, జబీవుల్లా, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, ఆర్‌కె ఖలీల్, కౌన్సిలర్లు మారుతిరెడ్డి, జయప్ప, శివకుమార్, నాగరాజు, ఆసిఫుల్లా, మల్లికార్జునగౌడ్, గిరీష్‌కుమార్, నాగేంద్రబాబు, రామచంద్ర, మణి, నాగేంద్రమ్మ, మహేష్‌గౌడ్, మల్లికార్జున, డాక్టర్ బాష, కిరోసిన్ బాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4న బాలయ్య రాక

హిందూపురం, జనవరి 31 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీసమేతంగా ఈ నెల 4వతేదీన హిందూపురం రానున్నారు. అదే రోజు సాయంత్రం మండల కేంద్రమైన లేపాక్షిలో ఆలయం వద్ద సాంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమంలో పాల్గొంటారు. 5వతేదీన మున్సిపాలిటీలో పలు వార్డుల్లో పార్టీ సమీక్షలను నిర్వహించనున్నారు.

మండల మీట్‌కు పలు శాఖ అధికారులు డుమ్మా

- సమావేశానికి కిందిస్థాయి శాఖ అధికారులు హాజరు

మాట్లాడుతున్న ఎంపిడిఓ అలివేలమ్మ

కనగానపల్లి, జనవరి 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ట్రాన్స్‌కో ఏఈ, అటవీ శాఖ అధికారి రవాణాశాఖ అధికారి, ఎంఐఓ డ్రిప్, వైఎస్ఆర్‌సిపి క్రాంతి పదం ఏపిఎం, హార్టికల్చర్ అధికారి, ఏఎస్ఓ, కేజిబివి స్పెషల్ ఆఫీసర్‌లు డుమ్మాకొట్టిన వారిలో ఉన్నారు. అలాగే తహశీల్దారు కార్యాలయం నుంచి తహశీల్దారు స్థానంలో సీనియర్ అసిస్టెంట్, పిహెచ్‌సి డాక్టర్ బదులు సూపర్‌వైజర్ హాజరయ్యారు. శాఖ అధికారులు చాలా మంది డుమ్మా కొట్టడం అలాగే దిగువ స్థాయి ఉద్యోగులు రావడంతో మండల సర్వ సభ్య సమావేశం అధికారులు గంటల్లో ముగించేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ అలివేలమ్మ, ఎంపిపి భాగ్యమ్మ, అగ్రికల్చర్ ఏఓ కృష్ణకుమారి, ఎంఈఓలు అరుణమ్మ, శ్రీదేవి, హౌసింగ్ ఏఈ చిరంజీవి, మండల పశువైద్యాధికారి సునీల్‌కుమార్, ఇన్‌చార్జ్ పిఆర్ జేఈ పుండరీకాక్షరెడ్డి, ఎంపిటిసిలు కృష్ణారెడ్డి, లడ్డు సావిత్రమ్మ, గరుగు రాజేశ్వరి, సర్పంచులు నామాల నారాయణరెడ్డి, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు

అనంతపురం అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం గుంతకల్లు నియోకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జ్ ఆర్.జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో 8, 10 క్లస్టర్, యూనిట్‌బూత్‌ఇన్‌చార్జ్‌లకు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ. గుంతకల్లు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలని వైసీపీ ప్రభుత్వం ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్టులోని అవకతవకలు, అక్రమ ఓటర్లను నమోదు చేశారని వాటిని నిశితంగా పరిశీలించాలని అక్రమాలు ఏవైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఐక్యమత్యంతో పనిచేసి గుంతకల్లు నియోజకవర్గంలో తె

చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం

- టిడిపి పార్లమెంట్ ఇంటిగ్రేటిటివ్ శిక్షణ ట్రైనర్ ఆదినారాయణ

పామిడి, జనవరి 31 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అవుతుందని టిడిపి పార్లమెంట్ ఇంటిగ్రేటిటివ్ శిక్షణ ట్రైనర్ ఆదినారా యణ పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి స్వగృహం నందు బుధవారం యూనిట్, పోలింగ్‌బూత్ ఇన్‌చార్జ్‌లకు రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్-6 పథకాలను ప్రజలకు వివరించటంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి పార్లమెంట్ ఇంటిగ్రేటిటివ్ శిక్షణ ట్రైనర్ ఆదినారాయణ మాట్లాడుతూ మహిళలకు మహాశక్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసు కొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంఎన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచి నీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబు నాయుడు అన్నివ ర్గాల భవిష్య త్తుకు గ్యారెంటీని ఇస్తున్నార న్నారు. మహాశక్తి, యువగళం, అన్నదాత, బిసిలకు రక్షణ చట్టం, ఇంటింటికి మంచినీరు, పూర్ టూ రిచ్ వంటి సూపర్-6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ ఎం.హెచ్.లక్ష్మి నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, యూనిట్ ఇన్‌చార్జ్‌లు రామాంజనేయులు, మాదవ, కుమార్ మోహన్, నాయకులు గాధిలింగగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రైనర్ ఆదినారాయణ

నూతన ఆరోగ్య,జగనన్న పాలవెల్లువ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

అనంతపురం రూరల్,జనవరి31ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం,జగనన్న పాలవెల్లువ కేంద్రాలను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,మండల కన్వీనర్లు స్థానిక సర్పంచ్ అంజినేయులు యాదవ్,ఎంపిటిసి గౌస్,వార్డు సభ్యులు,నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యంపై అధిక దృష్టి సాధించి ప్రతి పేద ప్రజలు ఆరోగ్యంగా జీవించడం కోసం వారికి మేరుగైన అందించలనే ఉద్యశ్యంతో ప్రతి గ్రామ సచివాలయం పరిధీలో ఒక ఆరోగ్య ఉప కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని అదే విధంగా పాడిరైతుల సంక్షేమం కోసం జగనన్న పాలవెల్లువ కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగి ందని కావున ప్రజల ందరు,పాడిరైలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు గోపాల్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, మండల కన్వీనర్లు రాధమ్మ, గొవిందరెడ్డి,ఎంపిపివరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, జెడ్పి టిసి చంద్ర కుమార్,నాయకులు మాధవరెడ్డి, వై.రామ కృష్ణారెడ్డి, బాల కృష్ణ,రామ్మోహన్, రామాంజినేయులు, వీరేష్,నాగరాజు,డాక్టర్లు మనోజ్, శారద,పంచాయితీ కార్యదర్శి రామ కృష్ణ, మండల స్థాయి అధికారులువై. పుల్లయ్య,శ్రీనివాసరెడ్డి, సచివాల య సిబ్బంది,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన జగనన్న పాలవెల్లువ కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

నూతన ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- ఆర్‌జెడి వెంటనే స్పందించాలి.. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నేతల ధర్నా

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ గు ర్తింపును రద్దు చేసి పాఠశాల ప్రిని ్సపాల్, యాజమాన్యంపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఏఐఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు రమణయ్య కుల్లయ్యస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో కూత వేటు దూరంలో ఉన్న సంసిద్ పాఠశాలలో లక్షల రూపాయలు విద్యార్థుల తల్లి దండ్రుల నుంచి ఫీజులు వసూలు చేసి విద్యార్థులను ప్రతిరోజు అక్కడ పని చేస్తున్న వార్డెన్ మధ్యం సేవించి వాతలు పడేటట్టు రెండు నెలల నుంచి కొడుతూ హింసిస్తున్న పాఠశాల యాజమాన్యం కనీసం పర్యవేక్షణ చేయకుండా బయటపడిన తర్వాత మాకు తెలియదు అని చెప్పడం బాధాకరంమన్నారు. జిల్లాలో విద్యాశాఖ అధికారులు కలెక్టర్ స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమ లో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ ఉమా మహేష్ మంజు హరి, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు గిరి సూర్య ప్రకాష్ బిమేష్ సోము ఏఐఎస్ఎఫ్ నాయకులు, రారాజు పవన్, శామ్యూల్ హర్ష తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులు అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలి - ఏపిడబ్ల్యూజే నేతల డిమాండ్

కలెక్టర్ గౌతమికి వినతిపత్రం అందజేస్తున్న ఏపియూడబ్ల్యూజే జిల్లా గౌరవాధ్యక్షులు రాచమల్లు భోగేశ్వరరెడ్డి

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

దరఖాస్తు చేసుకున ్న జర్నలిస్టులు అందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే) డిమాండ్ చేసింది. బుధవారం అనంతపురంజిల్లాలోని కలెక్టరేట్‌లోని కలెక్టర్ గౌతమి అధ్యక్షతన జరిగిన హౌసింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు హౌసింగ్ కమిటీ సభ్యుడు, ఏపియూడబ్ల్యూజే జిల్లా గౌరవాధ్యక్షులు రాచమల్లు భోగేశ్వరరెడ్డి వినతిపత్రం సమర్పించారు. అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు మరోసారి ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలని అందులో పేర్కొన్నారు. జర్నలిస్టు వాటా కింద 40 శాతం కట్టాలని చెబుతున్న డబ్బు ను ప్రభుత్వమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల షెడ్యూల్ ముంచుకొస్తున్న తరుణంలో ఆలోపే జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపియూడ బ్ల్యూజే డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్‌గౌతమి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా చూస్తామనీ హామీ ఇచ్చారు. జర్నలిస్టుల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

సొంత పార్టీ నేతలకు జగన్ వ్యవహారాలు నచ్చడం లేదు

- కోర్టులు ఎన్నిసార్లు మందలించినా, జగన్ ప్రభుత్వానికి బుద్ధి రాదు - మచ్చలేని చంద్రబాబుపై అవినీతి మరక అంటించాలని చూశారు - సుప్రీం కోర్టు తీర్పుతో..చంద్రబాబు అంటే ఏంటో మరోసారి తెలిసింది

- ఐఆర్ఆర్ పిటిషన్ కొట్టివేసిన నేపథ్యంలో పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు

అనంతపురం, జనవరి 31 ప్రభాతవార్త బ్యూరో

.హైకోర్టు, సుప్రీం కోర్టులు జగన్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా బుద్ధిరావడం లేదని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో ఇన్నర్ రింగ్ రోడ్ అంశంపై ప్రభుత్వం వేసిన పిటిషన్ కొట్టివేసిన నేపథ్యంలో అనంతపురంలోని తన నివాసంలో శ్రీరామ్ మీడియాతో మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు ఈ ప్రభుత్వానికి కొత్త కాదన్నారు. గతంలో కూడా చంద్రబాబుపై అనేక అక్రమ కేసులు పెట్టి, కోర్టులతో చివాట్లుతిన్నారన్నారు. కేవలం చంద్రబాబు వైసీపీ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారన్న అక్కసుతోనే ఇలా ఇబ్బంది పెట్టారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఎలాంటి తప్పులు చేయకపోయినా ఆయన్ని జైలుకు పంపించారన్నారు. కొన్ని సార్లు కోర్టులో కూడా న్యాయం జరగడం ఆలస్యం కావచ్చు కానీ అంతిమంగా న్యాయం గెలు స్తుందన్నారు. స్కిల్ కేసు, ఐఆర్ఆర్ కేసులతోపాటు ఇంకా చాలా అక్రమ కేసులు పెట్టారని ఇవన్నీ కోర్టుల్లో నిలబడవన్నారు. 40 ఏళ్లకుపైగా రాజకీయ జీవితంలో చంద్రబాబు ఏ రోజు ఒక్క తప్పు కూడా చేయలేదన్నారు. సొంత పార్టీ నేతలు ఏ చిన్న తప్పు చేసినా చంద్రబాబు ఊరుకోరని, ఇలాంటి వ్యక్తిని అక్రమంగా కేసుల్లో ఇరికించారన్నారు. సీఎం జగన్ తీసుకుంటున్న ఇలాంటి చర్యలను వైసీపీ నాయకులు కూడా సహించడం లేదన్నారు. ఇన్ని రోజులు మౌనంగా భరించి వైసీపీ నాయకులంతా ఇప్పుడు పెదవి విరుస్తూ బయటకు వస్తున్నారన్నారు. కేవలం సీట్లు దక్కలేదన్న కారణం మ ఆత్రమే కాదని, వారు ఇన్ని రోజులు అలాంటి పార్టీలో ఉన్నందుకు బాధపడుతున్నారన్నారు. ప్రస్తుతం చంద్రబాబు రా కదలిరా సభలకు వస్తున్న జనం చూస్తుంటే తెలుగు దేశం పార్టీ విజయం ఎప్పు డో ఖరారైందన్నారు. తెలుగుదేశం పార్టీకి 5 కోట్లప్ర జలే స్టార్ క్యాంపెయినర్లని అవినీతి, అక్రమాల్లో కూరుకుపోయిన ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు ఇక ఎంతో దూరంలో లేవని శ్రీరామ్ అన్నారు.

పరిటాల శ్రీరామ్

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

కొత్తచెరువులోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి అనంతపురం శ్రీ చైతన్య పాఠశాలల ఏజిఎం సుబ్బారెడ్డి విచ్చేసి జెండా వందనం గావించి క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు విద్యతోపాటు మాన సిక, శారీక ఉల్లాసాన్ని కలిగించే ఆటలతో కూడిన విద్య ఎంతో అవసరం అన్నారు. ఆటల వల్ల వినోదంతోపాటు చక్కటి క్రమశిక్షణ, పట్టుదల, ఐక్య మత్యం, సమయస్ఫూర్తి, కార్యదీక్ష, క్రీడా స్ఫూర్తి, చురుకుదనం, వంటి గుణా లు అలవడుతాయన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డీన్ హనుమంతు, ఏవోలు నాగరాజు, కేశవరెడ్డి, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్న దృశ్యం

మాదిగలను ఐక్యం చేసి సత్తా చాటుతాం

- IIన మాదిగల ఆత్మీయ కలయిక విజయవంతం చేద్దాం

రాప్తాడు, జనవరి 31 ప్రభాతవార్త

మాదిగలపై జరుగుతున్న టువంటి అన్యాయాలను ఎదుర్కోవాలంటే మాదిగలను ఐక్యం చేసి సత్తా చాటాలని మాదిగ నాయకులు పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండల పరిధిలోని మరూరు గ్రామంలో మాదిగల ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని మ ఆదిగల సంఘాల నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ స ంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాదిగలపై అనేక రకాల దాడులు, దౌర్జన్యాలు హత్యాచారాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టడానికి మాదిగలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమించాలన్నారు. ఫిబ్రవరి 11న లలిత కళాపరిషత్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో తీసుకెళ్లి విజయ వంతానికి కృషి చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగలను చైతన్య పరిచి ఫిబ్రవరి 11న జరుగు మాదిగల ఆత్మీయకలయికలో పాల్గొనడా నికి ప్రతి ఒక్కరూ కదిలి వచ్చే విధంగా చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సాకే హరి, మంత్రి సుదర్శన్, టిడిపి ఎస్సీ సెల్ పాలచర్ల ముత్యాలు, గంజి వంశీకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేతలు

లక్ష్మీనారాయణకు ఎస్కేయూ డాక్టరేట్

అనంతపురం, జనవరి 31, ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జనశక్తి నగర్ సచివాలయంలో వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్యదర్శి వడ్డే లక్ష్మీనారాయణకు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాల యం డాక్టరేట్ ప్రధానం చేసింది. దశాబ్ది వచన కవిత్వం (2001-2010) పరిశీలన అంశంపై ఎస్కేయూ తెలుగు తులనాత్మక సాహిత్య అధ్యయనశాఖ ప్రొఫెసర్ ఎన్.ఆర్. సదాశివరెడ్డి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించారు. ఈ మేరకు పరీక్షల నియంత్రణ అధికారి శ్రీరాం నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా లక్ష్మీనారాయణ ఎస్కేయు తెలుగు విభాగంలోనే ఎంఏ చేశారు. 14 జాతీయ, 5 అంతర్జాతీయ సదస్సులకు హాజరై పరిశోధన పత్రాలు సమర్పించారు. 6 వర్క్‌షాపులలో పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాసిన 12 పరిశోధన వ్యాసాలు ప్రముఖ జర్నల్స్‌లో ప్రచురిత మయ్యాయి. ఈ నేపథ్యంలో ఎస్కేయు నుండి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఎస్కేయు రిజిస్ట్రార్, ప్రొఫెసర్ లక్ష్మయ్య, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ప్రొఫెసర్ బాల సుబ్రమణ్యం, డీన్ ప్రొఫెసర్ నరసింహన్ అభినందించారు.

లక్ష్మీనారాయణ

విద్యార్థి దశ నుంచే సేవా భావం అలవర్చు కోవాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రగతి పథం యూత్ అసోషియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులుగా జరుగుతున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని కురుగుంట గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.శశాంక మౌళి , ఐక్య రాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, అనంతపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, ఎన్ఎస్ఎస్ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.విష్ణు ప్రియ, బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పాల్గొనిస్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యువత చదువుతోపాటు సేవాభావాన్ని కలిగి ఉండాలన్నారు. అలాఏగ ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలకు ద ఊరంగాఉండి సమాజానికి దగ్గరగా ఉండాలి అనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ఎ డ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి.నమిత రఘు కె.మహేంద్ర ధోని ప్రగతి పదం యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు జయమాలిటీ పవన్ సాకే రాజా గణేష్ తుకారం, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ తదితరులు

సిపిఎస్ ఉద్యోగుల సమస్యలపై మంత్రికి వినతి

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

విజయవాడలోని సచివాలయంలో బుధవారం ఎపిసిపిఎస్ ఎంప్లాయీస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ని కలసి సిపిఎస్ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సిపిఎస్/ఓపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక సంబంధిత, చాలా కాలం నుంచి అపరిష్కృతంగా మిగిలిన పోయిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు పాలెల రామాంజినేయులు యాదవ్, అధ్యక్షులు పఠాన్ బాజి, ఆర్థిక కార్యదర్శి జహీర్ అబ్బాస్, ఉపాధ్యక్షులు రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నగరంలో కమిషనర్ మేఘ స్వరూప్ ముమ్మర పర్యటన

అనంతపురం, జనవరి 31, ప్రభాతవార్త

అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ బుధవారం నగరంలో ముమ్మర పర్యటన చేశారు. వివిధ ప్రాంతా ల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సెంట్రల్ పార్క్, కంపోస్ట్ యార్డ్ తదితర వాటిని పరిశీలించారు. బిందెలవారి కాలనీలో పారిశుద్ధ్య సమస్యపై సంబంధిత పారిశుద్ధ్య అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతాన్ని సర్వే చేసి పారిశుద్ధ్య సమస్యకు శాశ్వత పరి ష్కారం చూపాలన్నారు. సెంట్రల్ పార్కును పరిశీలించి, నగర పాలక సంస్థ స్థలం ఎంత వుందని, ప్రస్తుత పరిస్థితులను ఆరా తీసారు. కంపో స్టు యార్డులో చెత్త నిర్వహణ, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. తడకలేరు వద్ద నూతనంగా రూ.29.76 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎస్టీపీ ప్లాంట్‌పొ పబ్లిక్ హెల్త్ ఈ సతీష్‌చంద్ర కమిషనర్‌కు వివరించారు. హరిశ్చంద్ర ఘాట్ వద్ద క్రెమేటోరియం మిషన్‌ఏర్పాటు మరియు సూర్యానగర్ రోడ్డు నిర్మాణంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ సతీష్‌చంద్ర, మున్సిపల్ ఇంజనీర్ సూర్యనారాయణ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శిరీష, ఇంఛార్జ్ ఎం.హెచ .ఓ. సంగం శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

మ్యాపును పరిశీలిస్తున్న దృశ్యం

కంపోస్ట్ యార్డ్‌లో పర్యటిస్తున్న కమిషనర్

మెగా డిఎస్సీ కాదు.. దగా డిఎస్సీ

- ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జనవరి 31 ప్రభాతవార్త

నిరుద్యోగుల కోసం మెగా డిఎస్సీ పేరిట ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి కేవలం 6 వేల పోస్టులు మాత్రమే విడుదలచేసి దగా డిఎస్సీగా మార్చారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీ నివాసులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వం మండి పడ్డారు. మన రాష్ట్రంలో 60 వేలుపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని పార్లమెం ట్‌లో కేంద్ర మంత్రి ప్రకటించగా, మన సర్కారు మాత్రం కేవలం 6వేల ఖాళీలను మాత్రమే భరీ తచేస్తున్నట్లు మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. ప్రతి ఉద్యోగి తన ఓటు ద్వారా తనకు జరిగిన నష్టానికి ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాడని ఆయన వివరించారు.

కాంగ్రెస్ పార్టీలోకి నాగమణి

అనంతపురం కల్చరల్, జనవరి 31 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న ట్లు అనంతపురంకు చెందిన నాగమణి తెలిపారు. బుధవారం ఆమె సిడబ్ల్యూసి సభ్య లు ఎన్.రఘువీరారెడ్డి, పిసిసి మాజీ అధ్యక్షులు శైలజానాథ , జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన డాక్టర్ రఘువీరారెడ్డి డాక్టర్ శైలజానాథ్, జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాగమణి

ఆర్.ఓ.సి.నెం. 1318/2023/ఎ1 పురపాలక సంఘ కార్యాలయము
గుంతకల్లు.తేది : 31.01.2024

దిన మరియు వారపు మార్కెట్ బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా గుంతకల్లు పురపాలక సంఘంనకు సంబంధించి ఈ క్రింద కనబరచిన గుత్తలను 2024-25 సం॥నకు లీజు ఇచ్చుటకు తేది: 08.02.2024 గురువారం ఉదయం 11.00 గం.లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణ నందు పురపాలక సంఘ కమిషనరు గారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ బహిరంగ వేలం వేయబడును. లీజు గుత్తల హక్కు పొందుటకు గాను వేలంలో పాల్గొను వారు 2024-25 సం॥నకు సంబంధించిన వేలం నోటిఫికేషన్ నందు పేర్కొన్న షరతులకు లోబడి, నిర్ణయించబడిన క్రొత్తగా జారీ చేయబడిన సాల్వెన్సీ సర్టిఫికేట్‌తో బాటు స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ నుండి ఎసి కంబరెన్స్ సర్టిఫికేట్‌ను దాఖలు పరచి వేలం నందు పాల్గొనవచ్చును. ధరావత్త సొమ్ము చెక్కుల ద్వారా స్వీకరించబడదు. లీజు షరతులు, తదితర విషయములను ఆఫీసు పని దినములలో రెవిన్యూ విభాగము నందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	లీజు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు మొత్తం రూ.	హాజరు పరచవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ మొత్తం
1.	దినము జరుపబడు పబ్లిక్ మార్కెట్ వసూలు చేసుకొను అధికారము మరియు మునిసిపల్ హద్దులు లోపల గల ప్రదేశమునందైననూ రోడ్డు మార్గంలలో వస్తువుల అమ్మకమునకు సుంకము వసూలు చేసుకొను హక్కు, వారపు మార్కెట్‌లో రుసుము చేసుకొను హక్కు	రూ.3,00,000/-	రూ.8,00,000/-
2.	దినము జరుపుబడు మార్కెట్‌లోని మాంసం దుకాణములపై సుంకము వసూలు చేసుకొను హక్కు	రూ.20,000/-	రూ.2,00,000/-
3.	పశు వధశాలలో సుంకము వసూలు చేసుకొను హక్కు మరియు మాంసము దుకాణములపై ప్రతిదినము వసూలు చేసుకొను హక్కు	రూ.6,000/-	రూ.1,00,000/-
4.	మేకలు, గొర్రెలు వధశాలలో సుంకము వసూలు చేసుకొను హక్కు	రూ.6,000/-	రూ.1,00,000/-

సం /- కమిషనరు, గుంతకల్లు, పురపాలక సంఘం.

హాజరు శాతం పూర్తిస్థాయిలో ఉండాలి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు ఓ.పెద్దన్న

అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలిస్తున్న ఓ.పెద్దన్న

కూడేరు, జనవరి 31 ప్రభాతవార్త

పిల్లల హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండాలని మెనూ పాటించాలని విజి లెన్స్

04ATP31_04ATP31.qxd 31-01-2024 PM 11:32 Page 1

.టౌన్‌ప్లానింగ్‌లో దోచుకో..దాచుకో

- కదిరిలో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు - రూ.లక్షల్లో ముడుపులు - కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ ఆరోపణ

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ నజిముున్నీసా సాధిక్

సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

కదిరి, జనవరి 31 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీలో ప్రభుత్వ నిబంధనకలు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులకు లక్షల్లో ముడుపులు తీసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని 26వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్ ఆరోపించారు. బుధవారం స్థానిక కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిము న్నీసా సాధిక్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా 26వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్ సమావేశంలో మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో విఎల్‌టి, ఇంటి ప్లాన్లు, దరఖాస్తు చేయాలంటే కొంత మంది బ్రోకర్లు ఏర్పాటు చేసుకున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వారానే వెళ్లాలని లబ్దిదారులు నేరుగా పోతే అష్టకష్టాలు పెడుతున్నారు. ఇలియాజ్ అనే బ్రోకర్ మున్సిపల్ కార్యాల యంలో తిష్టవేసి, కమిషనర్, టిపిఓ ముడుపులు ఇవ్వాలంటూ వసూళ్లకు పాల్పడు తున్నారన్నారు. రాయలసీమ కూడళ్లలోని చావిడి వద్ద పెద్ద భవనం నిబంధ నలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, ఇందులో రూ.4 లక్షలు చేతులు మారాయని సమావేశం దృష్టికి ఆయన తీసుకొచ్చారు. వీడి యోలు, ఫోటోలతో ఆధారాలు ఇచ్చినా చర్యలు తీసుకోవడంతో అధికారులు వెనుకంజ వేస్తున్నారు. ఈ విషయంపై టిపిఓ చంద్రవతి మాట్లాడుతూ.. సమావేశంలో చేసిన ఆరోప ణలు ఎంత వరకు రుజువు చేయగలరన్నారు. తాము నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలకు నోటీసులు, చార్జీ షీట్లు వేస్తామే తప్పా భవనాలను కూల్చే అధికారం తమకు లేదని టిపిఓ తెలిపారు. అలాగే మూడు నెల క్రితం 36 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవం చేసి టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేయాలని చైర్మన్ దృష్టికి తీసుకొస్తే ఇప్పటి వరకు అజెండాలో పెట్టకపోవడంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ.. విగ్రహాలు పెట్టడానికి కొన్ని ఆంక్షలు ఉన్నాయని, వాటిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కదిరి పుర పాలక సంఘంలో నవంబర్ 2023 మాసంలో జరిగి, ఆదాయ, వ్యయంలను కౌన్సిల్ ఆమోదం తెలిపింది. జనరల్ ఫండ్ 001 కింద రాబడులు 36,90,085 కాగా, ఖర్చులు రూ.25,41,432, న్యూ పిడి ఎస్ఎఫ్‌సి గ్రాంట్ 002 కింద 3,06,30,287కుగాను ఖర్చులు 95,34, 979కి కౌన్సిల్ ఆమోదం తెలి పింది. అలాగే 24వ వార్డు ఆల్ఫాముస్తఫా మాట్లాడుతూ.. గతంలో మం జూరైన పనులు వార్డుల్లో చేయకుండా కాంట్రాక్టరు లనిర్లక్ష్యం చేసి పనులు రద్దు చేయడంపై అధికారులను ఆయన నిలదీశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు గంగాధర్, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వై.రాంపురం గ్రామంలో 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ'

- ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్‌కు ఘన స్వాగతం - ఎర్రితాతస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, ఎడ్లబండిలో ఊరేగింపు - మీ బిడ్డను మరొకమారు ఆశీర్వదించాలని కోరిన పయ్యావుల కేశవ్

ఎర్రితాత స్వామి ఆల యంలో ప్రత్యేక పూ జలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, పయ్యావుల కేశవ్

జనం ముందు నడుస్తుండగా వెళుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 31 ప్రభాతవార్త

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ బుధవారం మండల పరిధిలోని తన సొంత పంచాయతీ కౌకుంట్ల లోగల వై.రాంపురం గ్రామంలో 'బాబు షూరిటీ -భవి ష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత తమ ఆరాధ్యదైవమైన స్థానిక ఎర్రిస్వామితాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అభిమానులు ప్రత్యేకంగా ముస్తాబు చేసిన ఎడ్లబండిలో డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలోకి భారీ ఊరేగింపుగా తరలివెళ్లగా మహిళలు హారతులుపట్టి పూలజల్లు కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ మీ బిడ్డను మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది టీడీపీ- జనసేన కూటమి ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు నెలకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. మహాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఒక కుటుంబంలో ఎంత మంది ఉన్నా నెలకు 1,500 రూపాయలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కార్యక్ర మం ద్వారా ఎంత మంది పిల్లలున్నా అందరికీ ఏడాదికి 15,000 రూపాయలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసు కొంటుందని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, మహి ళల్ని మహాశక్తులుగా తయారు చేసే బాధ్యత మా ప్రభుత్వానిదన్నారు. నియంతృత్వ జగన్ పాలనలో వ్యవస్థ లనీ న్ నాశనమయ్యాయని ఈ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

గ్రామీణుల చెంతకే సచివాలయ సేవలు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

రైతుభరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం జనవరి 31 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామీణుల చెంతకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని గోవిందపల్లి,రెడ్డిపల్లి గ్రామాల్లో డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లీనిక్,రైతుభరోసా కేంద్రాలను ప్రజాప్రతినిదులు,అధికారులతోపాటు నియోజ కవర్గం సమన్వయకర్త వీరాంజనేయులుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లడుతూ టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు పనులు జరగాలంటే ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగేవారని జగనన్న ప్రభుత్వం వచ్చిన ప్పటి నుంచి సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దకే సేవలు అందిస్తున్నారు.రాష్ట్రంలో రైతన్నలకోసం జగన్న విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి రైతన్నల కష్టాలను తీర్చారన్నారు.

రూ,4.40 కోట్ల నిధులతో తారు రోడ్డునిర్మాణం : అనంతపురం తాడిపత్రి హైవే రోడ్డు నుండి జంతలూరు దగ్గర ఏర్పాటు అవుతున్న సెంట్రల్ యూనివర్సిటీ వరకు రెండు వరసల తారు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి శంకుస్థాపన చేశారు.దాదాపు రూ. 4.40 కోట్లు హైయ్యర్ ఎడ్యుకేషన్ విభాగం నిధులతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టను న్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు వైసిపి నాయకులు ఆలూరు రమణరెడ్డి, ఎంపీడిఓ తేజోత్స్న, మం డల వ్యవసాయ శాఖ అది కారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, మండల కన్వీనర్ నరేష్, గోవిందపల్లి సర్పంచు రాములమ్మ, ముస లన్న,ఎంపిటీసీలు దయ్యాల కుంటపల్లి శివారెడ్డి,పసులూరు చినపరెడ్డి, రోటరీపురం గంగరాజు, రంగా,తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు సచివాలయం, వైద్యసిబ్బంది,తదితిరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక - దండోరా కూడా వేయని వైనం

జిల్లా అధికారులు మాట్లాడుతున్న దృశ్యం

బెలుగుప్ప, జనవరి 31 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో బుధవారం రోజు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా బెలుగుప్ప మండల వ్యాప్తంగా 1-4-2022 నుంచి 31-3-2023 వరకు మండల వ్యాప్తంగా 19 గ్రామ పంచాయితీలలో 7.46కోట్ల కరువు ఉపాధి పనులు చేపట్టారు. ఈ తనిఖీలో స్టేట్ రీసెర్చ్ పర్సన్ లోకేష్, వారికి సంబంధించిన అధికారులు 10-1-2024 నుంచి 31-1-2024 వరకు తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పిడి వేణుగోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ పిడి సుధాకర్‌రెడ్డి, విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, ఎంపిడిఓ రామచంద్రా ఈ కార్యక్రమానికి ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించారు. ఈ సామాజిక తనిఖీలో మొత్తం మండల వ్యాప్తంగా 1386 పనులను చేపట్టినారు. ఈ పనులకు హౌసింగ్, పంచాయితీ రాజ్, ఉపాధిహామీ పథకాల ద్వారా జరిగా యని తెలిపారు. ఈ పనులలో చెల్లించిన మొత్తం 7.46 కోట్లు అందులో ఈ పనులకు అపరాధ రుసుము 17,720 రూపా యలు, 67వేలు రూపా యలు రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. అందులో చేసిన పనుల కు సక్రమంగా ఫోటో అప్‌లోడ్ చేయని పనులకు బిల్లులు చెల్లించారని వారు గుర్తించారు. ఈ సమాజిక తనిఖీలు తూతూ మంత్రంగా నిర్వహించి మండల అధికారులు, జిల్లా అధి కారులు చేతులు దులుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో కనీసం గ్రామాల నుంచి కూలీలు కూడా పాల్గొన లేదు. గ్రామాల్లో ఈ సామాజిక తనిఖీలు ఏర్పాటు చేసినప్పుడు పంచాయితీకి సంబంధించిన అధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనలేదు. కనీసం గ్రామ సచివాలయాలలో గ్రామ సభలు ఏర్పాటు చేస్తామని గ్రామాలలో దండోరా కూడా వేయించలేదు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్,

జనవరి 31 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలంలోని దేవుని ఉప్పలపాడు, చెర్లోపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాల యం వ్యవస్థతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయం, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓను సన్మానించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎంపిడిఓ సాల్మన్‌రాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాప్తాడు,

జనవరి 31 ప్రభాతవార్త

రాప్తాడు మ ండలం నుంచి వైఎస్ఆర్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ సాల్మన్‌రాజ్‌ని ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయ ణరెడ్డి, జడ్పిటిసి పసుపుల హేమా వతి ఆదిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మారూరు ఎంపిటిసి చెన్నారెడ్డి, ఏఓ రత్నబాయ్, సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, నరసింహారెడ్డి, పంచాయితీ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలో రౌడీషీటర్ల పాగా..!

యాడికి(తాడిపత్రి),జనవరి31, ప్రభాతవార్తః వివాదాస్పద స్థలాలపై తాము కన్నేస్తే కరిగిపోవాల్సిందే అన్నట్లు మండల పరిధిలోని కొందరు రౌడీషీటర్లు వ్యవహరిస్తున్నారు. హద్దులు మీరితే తాట తీస్తాం అంటూ పోలీసులు చేసే హెచ్చరికలు వీరికి ఏ మాత్రం అడ్డుకట్ట వేయలేక పోతున్నాయి. ఇటీవల హిందూ, ముస్లింలకు చెందిన వివాదాస్పద స్థల పంచాయతీలో ఓ సస్పెక్ట్ షీటర్ జోక్యం చేసుకోవడం, వివాదం మరింత రాజేయాలని చూడటంతో పోలీసులు ఆదిలోనే అడ్డుకట్ట వేయడం గమనార్హం. రాయలచెరువు ప్రాంతంలోని ఇద్దరు రౌడీషీటర్ల ఆగడాలకు అధికారులు బేంబేలెత్తి పోతున్నారు. వివాదాస్పద స్థలాలు కేవలం అగ్రిమెంట్ చేసుకోవడం, మిగతా పనంతా తామే చూసుకుంటామని విక్రయ దారులతో మాట్లాడుకొని సంబంధిత భూమి పక్కన ఉన్నవారిని భయభ్రాంతులకు గురి చేయడం ఈ రౌడీషీటర్ల నిత్య కృత్యమవుతోంది. తాము కేవలం అగ్రిమెంట్ చేసుకున్న భూమి చెక్కుబందీల ప్రకారం ఎక్కడుందో కూడా గ్రహించకుండా ఓ మహిళా పారిశ్రామిక వేత్త పక్కన ఉన్న భూమిని దౌర్జన్యంగా దున్నేసి తమ రౌడీయిజాన్ని ప్రదర్శించడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వీరి దౌర్జన్యాన్ని తాళలేక అధికారులు కూడా డాక్యుమెంట్ ప్రకారం చుట్టుపక్కన ఉన్నవారికి కాకుండా ఇతరులకు సర్వే నోటీసులు ఇస్తుండటం అధికారుల అసమర్థతకు తార్కాణంగా బాధితులు పేర్కొంటున్నారు. వీరి ఆగడాలకు తాళలేక బాధితురాలైన ఆ మహిళా పారిశ్రామిక వేత్త ఎస్పీని, కలెక్టర్‌ను ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారులు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అక్కచెల్లెమ్మల సాధికారతే సిఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం

వచ్చే ఎన్నికలల్లో మీరంతా ప్యాన్ గుర్తు బటన్ నొక్కి మరోసారి జగనన్న సిఎం చేయాలి - అభివృద్ధి సంక్షేమమే సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం - మోసాలు,దగా,కుట్రలు,జెండాల జతకట్టుకోవడమే చేయడం చంద్రబాబు పాలసీ - వైఎస్సాఆర్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సమావేశానికి హాజరైన డ్వాక్రా మహిళాలు

అనంతపురం రూరల్,జనవరి 31 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.జగన్‌మోహన్‌రెడ్డి అక్కచెల్లెమ్మల సాధికారతే ధ్యేయంగా పాలన సాగించడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం అనంతరూరల్‌మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లోరాచానపల్లి, అక్కంపల్లి,కొడిమి, ఎన్ఎన్‌కుంట, కామారుపల్లి, కురుకుంట,చిన్నంపల్లి,తాటిచెర్ల,సోమలదొడ్డి గ్రామ సచివా లయాలోని వైఎస్సార్ ఆసరా పథకం కింద డ్వాక్రా మహిళ లబ్దిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంను అధికారులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరైయ్యారు. డ్వాక్రా సంఘాలకు నాలుగోవ విడత మంజూరు చేయడంతో ఆ చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మండల నాయకులతో కలసి ఎమ్మె ల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పానలను సాగించడం జరు గుతుందని గత టిడిపి పాలనంతా చంద్రబాబు మోసాలు, దగాలు మాత్రమే కనిపించేవన్నారు. వైఎస్సార్‌ఆసరాతో పాటుసున్నావడ్డీ, చేయూత, కళ్యాణ మస్తు, షాదీతోపా తోపాటు మహిళా సాధికారత కోసం అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన లాంటీ పథకాల నిధులనునేరుగా అక్కచెల్లెమ్మల ఖాథాలలో జమ చేయడంతో ఈ వైఎస్సార్ ఆసరాతో అక్కచెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను నెరవేర్చిన గొప్ప వ్యక్తి జగనన్నఅన్నారు. సంక్షేమ పథకాల పేరుతో 56 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 2.58 లక్షల కోట్లు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో సిఎం జగన్ మోహన్‌రెడడ్డి జమచేయడం జరిగిందన్నారు.గతంలో నారా చంద్రబా బునాయుడు డ్వాక్రా సంఘాల మహిళాలను మోసం చేయడం జరిగిందన్నారు. రాప్తాదులో గతంలో ఉన్న పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదని కాని నేను అలాకాదాని నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నా రన్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మహిళా సాధికారతను చేసి చూపించా రన్నారు.మహిళా శక్తి అండగా ఉంటే సీఎం జగన్‌ను ఏ శక్తులు ఏమి చేయలేవన్నారు. జగనన్న హయంలో నియో జకవర్గంలో 17 వేల ఇల్లు మంజూరు అయ్యాయని మరో 11 వేల ఇళ్లు మంజూరు కావడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ సథకాలకే ఇప్పటి దాకా రూ.3వేల కోట్లు ఖర్చు చేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇంటీపట్టాలు అందించడం జరిగిందన్నారు. అదే విధంగా సంక్షేమ పథకాల ద్వారా ఆస్తులు ఇచ్చి వారి అప్పులు తీర్చడం జరుగుతుందన్నారు.ఏనాడు రాష్ట్రానికి మంచి చేయాని నాయకులంతా ఏకమవుతు న్నారన్నారు.జగన్ 2.53 లక్షల కోట్ల నేరుగా సంక్షేమ పథకాల ద్వారా జనాల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి జనం గుండెల్లో దేవడవుతాడనే ఆసూయతో ఆయనను రాజకీయంగా దెబ్బ తీసేందుకు రాష్ట్రాన్నినాసనం చేసేందుకు పార్టీలు జత కట్టీ వస్తున్నయని ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికలలో మీరంతా ప్యాన్ గుర్తు బటన్ నొక్కి ఇంత మంచి చేస్తున్న వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్ళి సిఎం చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోగా రూరల్,ఆత్మకూరు మండలాలకు తుంగభద్ర జలాలు తీసుకవచ్చి ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామన్నారు. రాప్తాదు నియో జకవర్గ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న తనను మరోమారు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.పుల్లయ్య, ఏపిఎం శివకుమార్‌రెడ్డి ,ఎంపిపి వరలక్ష్మి,వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి,జెడ్పిటిసి చంద్రకుమార్, మండలకన్వీనర్లు రాధమ్మధనుంజయయాదవ్, గొవిందరెడ్డి, బండి పవన్‌కుమార్, సర్పంచులు అంజినేయులు యాదవ్, మల్లెల పుష్పావతి లింగమయ్య, సుబ్బిరెడ్డి, ఎంపిటిసిగౌస్, మాజీమార్కెట్ యార్డ్‌చైర్మన్లు నాగేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి రమణారెడ్డి,ఉప సర్పంచ్ వరలక్ష్మి,నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, మాధవరెడ్డి,వై. రామకృష్ణారెడ్డి, రామ్మోహన్, బాలకృష్ణ, రామాంజినేయులు, నీరుగంటీ నారాయణరెడ్డి, అంజినరెడ్డి, రాయల్‌సుబ్బు డీలర్లు రామాంజినేయులు, అశోక్ ఆనందరెడ్డి, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు రామకృష్ణ, మహేశ్వరరెడ్డి,హిదయతుల్లా,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో డ్వాక్రా మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధిని ప్రజాసంక్షేమమే జగమ్మోహన్‌రెడ్డి లక్ష్యం

- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి - రామరాజుపల్లి, పాళ్యం గ్రామాల్లో సచివాలయం, ఆర్బీకే, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాల ప్రారంభం

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న బోయ గిరిజమ్మ, లిఖిత

పామిడి, జనవరి 31 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధికి ప్రజాసంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని రామరాజుపల్లిలో సచివాలయం (రూ.43.60 లక్షలు), అగ్రికల్చర్ ప్రొడ్యుస్ స్టోరెజ్ బిల్డింగ్ (రూ.26.30 లక్షలు), వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్ (రూ.20. 80)లను బుధవారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఎంపీపీ భోగాతి మురళీమో హన్‌రెడ్డితో కలిసి ప్రారం భించిరు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాబి. వృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాక్షించా రు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడప కు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాందీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించి స్వర్గీయ వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచవాలయ వ్యవస్థను రూపొందించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారని తెలియజేశారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివార్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మార్గ దర్శకులుగా మారారంటూ వైసీసీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సాధిస్తున్న ప్రగతి ద్వార ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. అనంతరం పాళ్యం -కత్రిమల గ్రామాల మద్య విద్యుత్ సభ్‌స్టేషన్ (రూ.2.4కోట్లు), పాళ్యంలో వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ (రూ.20.80)లను ఎమ్మెల్యే వై.వెం కట్రామిరెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు ఆయాగ్రామాల వైసీపీ శ్రేణులు, ప్రజలు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖితలకు ఘనస్వాగతం పలుకుతూ వారిని సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, ఈఓ ఆర్‌డి శశికళ, గుత్తి ఏడిఏ వెంకట్రా ముడు, మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, ఏపిసిపిడిసిఎల్ ఏఈ మధుసూదన్, పంచాయతీరాజ్ డిఈ మురళీ, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయ ణరెడ్డి, జేసిఎస్ మండల ఇన్‌చార్జ్ ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయకులు బెల్లాల రమణారెడ్డి, నీలూరు హరినాథ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, ముంటి మడుగు సూరి, రామేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తలారి నరశింహ, తుల్లాబాయ్, రామ్మోహన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సర్పంచులు ముత్యాలర్‌డ్డి, నారాయణస్వామి, నాగేశ్వర్‌రెడ్డి, మహేశ్వరి, హుసేన్‌ఫీర, రంగారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం అభివృద్ధికి జగన్ ఇచ్చిన నిధులు కావు ప్